

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 22 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 18




# కొడవటంచలో చారిత్రాత్మక ఘట్టం

- నేత్రపర్వంగా లక్ష్మీనరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠ
- చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా మహా ప్రతిష్ఠాపన
- ముఖ్యఅతిథిగా హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- భక్తులతో కిటకిటలాడిన ఆలయం
- చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో ఆలయానికి నూతన శోభ
- మంచి చేసే వారికి భగవంతుని ఆశీస్సులు ఉంటాయి
- తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి (రేగొండ) మేజర్ న్యూస్: కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో లక్ష్మీనరసింహుని ప్రతిష్ఠ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా వైభవంగా వేద మంత్రోచ్చారణల మధ్య నేత్రపర్వంగా జరిగింది. ఆధ్యాత్మిక, ఆనందోత్సవంశ్రీ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో నూతన శోభ సంతరించుకుంది. శనివారం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సభాపతి మాట్లాడుతూమంచి చేసే వారికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులుంటాయ ని దేవాలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 12.15 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు మిగతా 2లో..

# నేడు దేవాదులకు సీఎం రేవంత్ రెడ్డి





## ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు, తుపాకుల గూడెం, సమ్మక్క సాగర్ బ్యారేజ్ లను సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం సందర్శించనున్నారు మిగతా 2లో..

## పంకెన గోదావరిలో అర్ధరాత్రి తవ్వకాలు

ఇసుక కోసమా... మరేమైనా లభ్యమైనదా?

ఇసుక కోసం అయితే గోదావరిలో 10 ఫీట్ల గొయ్యి అవసరమా?

అర్ధరాత్రి గోదావరిలో తవ్వాల్సిన అవసరమేంటి?

సుమారు 10 ఫీట్ల గొయ్యిలో ఏమి లభ్యమయింది?

అధికారులకు తెలిసి జరిగిందా తెలియకుండా జరిగిందా?



2 లో

## పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్




2 లో

బంజారాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సహకారం అందిస్తా

మంత్రి కొండా సురేఖ

సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవంలో పాల్గొన్న మంత్రి


బంజారా మహిళ తో కలిసి నృత్యం చేసిన మంత్రి కొండా సురేఖ

## రామప్పను సందర్శించిన ఆర్టీఐ కమిషనర్



2 లో

## నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానుకోటకు రాక



2 లో

# కొడవటంచలో చారిత్రాత్మక ఘట్టం







మొదటి పేజీ తరువాయి..

భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా అదనపు నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం సభాపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఆలయ పునః ప్రతిష్ఠకు సంబంధించిన సంప్రోక్షణ కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు.పునః ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకు న్నారు. స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య యాగశాల కార్యక్రమాలు, కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహించబడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలేకాక సామాజిక ఐక్యతకు ప్రతీకలని తెలిపారు. కొడవటంచలోని ఈ చారిత్రక దేవాలయం పునఃప్రతిష్ఠ జరగడం శుభసూచకమని పేర్కొన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాలయ చైర్మన్ సంపత్ రావు, ఈఓ మహేష్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.





# పంకెన గోదావరిలో అర్ధరాత్రి తవ్వకాలు

పలిమెల ఫిబ్రవరి, 21 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామ గోదావరి లో రెండు రోజుల క్రితం అర్ధరాత్రి భారీ వాహనంతో గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు నిర్వహించినట్టు విశ్వసనీయ సమాచారం. పంకెన గ్రామ గోదావరి తీర ప్రాంతంలో భారీ వాహనంతో అర్ధరాత్రి సుమారు 10 ఫీట్ల కు పైబడి గొయ్యి తీసినట్లు విశ్వసనీయ సమాచారం పలువురు గ్రామ ప్రజలు వెళ్లి చూసి గోదావరిలో ఇసుక కోసం గోదావరి మొత్తం ఇసుక ఉండగా ఒక్క దగ్గరనే 10 ఫీట్ల లోతులో తవ్వాల్సిన అవసరం ఏంటని మరి దేని కోసం తవ్వారు ఏమైనా లభ్యం అయ్యాయా అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇసుక కోసం అర్ధరాత్రి తవ్వకాలు నిర్వహించాల్సిన అత్యవసరం ఏంటి ఒకవేళ ఇంటి నిర్మాణం కోసం అయితే తాసిల్దార్ కార్యాలయంలో అనుమతి తీసుకొని నిర్భయంగా ఇసుక తీసుకు వెళ్లే అవకాశం ఉండగా అర్ధరాత్రి ఇసుక గోదావరిలో 10 ఫీట్లు గొయ్యి తీయాల్సిన అవసరం ఏమిటని పలువురు వాపోతున్నారు. ఈ సంఘటన అధికారులకు తెలిసి జరిగిందా తెలియకుండా జరిగిందా అనేది తెలియాల్సి ఉండగా ఈ విషయం పై మండల తహసిల్దార్ అనిల్ ని సూర్య ప్రతినిధి అడుగగా ఈ వారం రోజులలో మా కార్యాలయం నుండి మేము ఎవ్వరికి ఇసుక కోసం అనుమతి ఇవ్వలేదు అని తెలిపారు.

## రామప్పను సందర్శించిన ఆర్టీఐ కమిషనర్

వెంకటాపూర్ (రామప్ప) పిబ్రవరి 21మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంను శనివారం ఆర్టీఐ కమిషనర్ పి.వి. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఉమాశంకర్ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువాలతో సన్మానించారు.అనంతరం ఆలయ విశిష్టతను శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంటాల విజయ్ కుమార్ వివరించారు. వారి వెంట టూరిస్ట్ పోలీస్, వెంకటాపూర్ పోలీసులు,దేవాదాయ, పురావస్తు పర్యాటక శాఖల సిబ్బంది ఉన్నారు.

## నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానుకోటకు రాక



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 21మేజర్ న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదివారం మహబూబాబాద్ కు రానున్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెన్నం రాఘువేందర్ రెడ్డి ఇటివల మృతిచెందారు. 22న రాఘువేందర్ రెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరై ఆయన కుమారులు కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి,బిగ్ టివి చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి లను పరామర్శించిన అనంతరం హైదరాబాద్ కు బయలుదేరుతారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానుకోట పర్యటన సందర్భంగా ఆర్డిఓ కృష్ణవేణి, తహశీల్దార్ చంద్ర రాజేశ్వర్ లు హెలికాప్టర్ సురక్షితంగా ల్యాండ్ కావడానికి ఎలిప్యాడ్ స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.





# నేడు దేవాదులకు సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి..

ప్రాజెక్టుల పురోగతి, నీటి నిల్వలు, సాగునీటి పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్...

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం దేవాదుల ప్రాజెక్ట్ రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా ఇంచార్జ్ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి పరిశీలించారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కన్నాయిగూడెం దేవాదుల ప్రాజెక్ట్ పరిశీలన పర్యటన సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రాజెక్ట్ ఆవరణలో అధికారుల సమావేశ ప్రాంతాన్ని , హెలిపాడ్, గోదావరి నది వ్యూ పాయింట్ ను పరిశీలించి, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఇరిగేషన్ఈఈ శంకరయ్య, నారాయణ, ఆర్ డి ఓ వెంకటేష్, డిపిఓ వెంకయ్య ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల హాజరు శాతం పెంచాలి

### కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్, విత్తనాల డిబ్లింగ్ త్వరగా పూర్తి చేయాలి

### సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ సూర్య (ప్రతినిధి, 21మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలోని వివిధ మండలాలలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల హాజరు శాతం



పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం జిల్లాలో అమలవుతున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ప్రగతి పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అమలులో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లేబర్ బడ్జెట్ లక్ష్యం సాధించడంలో వెనుకబడిన మండలాలు వారం రోజులలోపు ఉపాధి హామీ కూలీల హాజరు శాతం పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.ఉపాధి హామీ కూలీల సమీకరణ ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి భాధ్యత అని,ఈ విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు.అన్ని గ్రామాలలో నిర్వహించబడుతున్న నర్సరీ లలో వందశాతం బ్యాగ్ ఫిల్లింగ్ మరియు విత్తనాల డిబ్లింగ్ జరగాలని,ఈ విషయంలో సంబంధిత మండల పంచాయతీ అధికారి, మండల పరిషత్ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తగు శ్రద్ధ వహించాలని సూచించారు.అంతేకాకుండా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరి చేయబడి పంచాయతీరాజ్




ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టబడిన పనులన్నీ వెంటనే మొదలుపెట్టాలని,ఇప్పటికే పూర్తయిన పనులన్నింటినీ ఆన్లైన్లో కంప్లీట్ అని చూపించాలని, అందరూ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లను, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లను, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ ను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ అధికారి నిర్వాహక ఇంజనీర్లు, సహాయ కార్యనిర్వాయక ఇంజనీర్, వివిధ మండలాల ప్రోగ్రాం అధికారులు, మండల అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులు, అదనపు ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### పథకాల పురోగతి, పూర్తి వివరాలు,

## సమాచారం సిద్ధం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 21 ,మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర పథకాల పురోగతి, పూర్తి వివరాలు, సమాచారం సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. కేంద్ర పథకాల అమలు తీరుతెన్నుల ను, తద్వారా ప్రజల ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన, తదితర అంశాలను, లక్ష్యాల చేరువ వంటిని పరిశీలించుటకు కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద దేశవ్యాప్తంగా 5 జిల్లా లు ఎంపిక కాగ అందులో జనగాం ఒకటన్నారు. ఆర్ పి ఆర్ పి కార్యక్రమం కింద 48 కేంద్ర పథకాల అమలు ను సమగ్రంగా పరిశీలించేందుకు ఈ నెల 23వ తేది సోమవారం కేంద్ర బృందం జిల్లా లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ శాఖ లు చేపట్టవల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. జిల్లాల్లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను పెంచే లక్ష్యంతో, యువతలో నైపుణ్యం, సాంకేతికత, పెట్టుబడి ద్వారా వ్యవసాయ నిరుద్యోగాన్ని పరిష్కరించ డంపై దృష్టి పెడుతుందని, ముఖ్యంగా గ్రామీణ మహిళలు, యువత, చిన్న రైతుల ను బలవంతపు వలసలను తగ్గించడానికి లక్ష్యంగా చేసుకు పథకాలు ఉపయోగపడుతాయని తెలిపారు. ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనను, ప్రధాన మంత్రి కిసాన్ మంధన్ యోజన, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్ యోజన, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన , మహిళా మరియు శిశు అభివృద్ధి, మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ , పెన్షన్ యోజన వంటివి మొత్తం 48 పథకాలకు సంబం దిం చి జిల్లాలో అమలు చేస్తున్న పూర్తి సమాచారాన్ని సిద్దం చేసుకోవాలని సంబందిత అధికారులకు కలెక్టర్ సూచించారు. కేంద్ర బృందం సభ్యులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని, అలాగే రైతులు, రైస్ మిల్లర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో, రైతులు, మహిళలతో నేరుగా కలిసి ముచ్చటిస్తారని తెలిపారు. పక్క ప్రణాళిక ప్రకారం అన్ని వివరాలను సిద్దంగా చేసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వసంత, జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని, వివిధ శాఖ ల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చరిత్రలో స్వరాజ్య స్థాపనకు కృషి చేసిన మహానేత ఛత్రపతి శివాజీ

### గణపురం మేజర్ గ్రామపంచాయతీ

### సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

### మండల కేంద్రంలో ఘనంగా

### ఛత్రపతి జయంతి వేడుకలు మహా అన్నదానం



గణపురం రూరల్ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య:చరిత్రలో స్వరాజ్య స్థాపనకు కృషి చేసిన మహానేత ఛత్రపతి శివాజీ మహారాజ్ అని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఛత్రపతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివాజీ మహారాజు దేశభక్తి, ధైర్యసాహసాలు పరిపాలనా దక్షత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. చరిత్రలో స్వరాజ్య స్థాపనకు కృషి చేసిన మహానేతగా శివాజీ మహారాజు చిరస్థాయిగా నిలిచారని, ఆయన ఆశయాలను అనుసరించడం ప్రతి భారతీయుడి



కర్తవ్యమని అన్నారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్



ఓరుగంటి కృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఆవుల కిరణ్, లక్ష్మారెడ్డి, బత్తిని శివశంకర్ గౌడ్, పోతర్ల మల్లికార్జున్ యాదవ్, మాదాసు మొగిలి గౌడ్, గంధం ఓదాకర్, యూత్ నాయకులు పసునూటి రాజు , బొల్ల శ్రీకాంత్, బోడిగే శివ,మచ్చిక రక్షిత్, పల్లబోయిన శివశంకర్, నూనెగంటి రజినీకాంత్, ఆషాఢం మధు,మహమ్మద్ పాషా,మామిడి శివ, మామిడి అజయ్, రావుల వినయ్, మార్క ధనుష్, గుర్రం కిషోర్, పసునూటి శ్రీకాంత్, మల నగేష్, దాసరి రోహిత్, ఓరుగంటి వెంకటేష్,బొమ్మ ప్రదీప్, ఎగోళం భాను తదితరులు పాల్గొన్నారు.

కళలు కనండి వాటిని సహకారం చేసుకోండి అంటూ డా.అబ్దుల్ కలాం యువతకు ఇచ్చిన సందేశాన్ని అక్షరాల నిజంచేసి నిరూపించాడు గీసుగొండకు చెందిన యశ్ వీరగోని.గీసుగొండ గ్రామానికి చెందిన వీరగొని బిక్షపతి అరుణజ్యోతి ల కుమారుడు యశ్. బతుకుదెరువు కోసం యశ్ తండ్రి బిక్షపతి ఒక రెస్టారెంట్ లో క్యాషియర్ గా పని చేశాడు.పిల్లల చదువు కోసం గీసుగొండ నుంచి వరంగల్ కు వెళ్ళాడు.ఒక లోయర్ మిడిల్ క్లాస్ కుటుంబంలో పుట్టిన యశ్ తన కళలతో మొదలైన తన ప్రయాణాన్ని నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి వ్యాపార సామ్రాజ్యంగా మార్చుకున్నాడు.





- చదువును ఆయుధంగా మార్చి..పేదరికాన్ని జయించి ఆలోచనలో ఫ్లై..ఆచరణలో హై..
- 10 విభిన్న రంగాలలో రాణిస్తున్న గీసుగొండ యువకుడు
- ఎండ్ టు ఎండ్ ప్రాసెస్ తో విదేశీ విద్యకు సులభ మార్గం
- 480కి పైగా అమెరికా యూనివర్సిటీలతో ఒప్పందం
- ఫ్లై హై కన్సల్టెన్సీ ద్వారా విద్యా, ఉపాధి పొందుతున్న వేల మంది విద్యార్థులు
- విరాట్ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు
- తెలంగాణ,ఏపీ,యూఎస్ లో బ్రాంచ్ లు లోకల్ టూ గ్లోబల్ విస్తరించిన యశ్ ప్రస్థానం

# యువతకు స్ఫూర్తి యశ్ వీరగోని





గీసుగొండ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా గీసుగొండ గ్రామానికి చెందిన యశ్ వీరగోని బాల్యం నుండి చదువులో ముందుంటు ఏదైనా కొత్తగా చేయాలనే పట్టుదలగా ఉండేవాడు. పరిమిత వనరులు..కానీ అసాధారణ ఆలోచనలు. చిన్నప్పటి నుంచే చదువును ఆయుధంగా చేసుకుని ముందుకు సాగాలనే సంకల్పం ఆయనను నిలబెట్టింది. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి ఫార్మసీ విద్య పూర్తిచేసిన యశ్, మరింత విస్తృత దృక్పథంతో అమెరికా వెళ్లాడు.గవర్నర్స్ స్టేట్ యూనివర్సిటీ లో హెల్త్ ఇన్ఫర్మాటిక్స్ మాస్టర్స్,విర్జీనియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ లో హెల్త్ కేర్ మేనేజ్మెంట్లో ఎంబీఏ పూర్తి చేసి ,తన జీవితానికి ఒక స్పష్టమైన దిశను నిర్ణయించుకున్నాడు.అమెరికాలో గడిపిన 17 సంవత్సరాలకు పైగా కాలం ఆయనను కేవలం ఒక ప్రొఫెషనల్ గా మాత్రమే కాకుండా,ఒక ఆలోచనాత్మక నాయకుడిగా తీర్చిదిద్దింది.క్లినికల్ సైంటిస్ట్ గా పనిచేస్తూ,ప్రపంచ స్థాయి సంస్థలైన కోవన్స్, ల్యాబ్ కార్ప్,బయో క్లినికా,హెల్త్ కేర్,బయో క్లినికా, డబ్ల్యూఐఆర్బి కోపర్నికస్ గ్రూప్ వంటి సంస్థలతో కలిసి పనిచేశాడు.రోగులకు కొత్త ఆశలను అందించే పరిశోధనల్లో భాగస్వామిగా ఉండటం ఆయనకు సంతృప్తిని ఇచ్చింది.కానీ అదే సమయంలో ,విదేశీ విద్య కోసం వచ్చిన విద్యార్థులు ఎదుర్కొంటున్న గందరగోళం,అవగాహన లోపం,ఆర్థిక ఒత్తిడిని దగ్గర నుంచి చూశాడు.ఆ





అనుభవాలే ఆయన జీవితంలో ఒక కీలక మలుపు తీసుకొచ్చాయి.నేను ఎదుర్కొన్న కష్టాలు మరెవ్వరూ పడకూడదు అనే ఆలోచన నుంచే ఫ్లై ఐ కన్సల్టెంట్ పుట్టింది.విదేశీ విద్యను ఒక కలగా కాకుండా,అందరికీ అందుబాటులో ఉన్న అవకాశంగా మార్చాలన్నదే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నాడు.ఈ రోజు ఫ్లై హై ద్వారా 20,000కు పైగా విద్యార్థులు తమ గ్లోబల్ డ్రీమ్స్ ను సాకారం చేసుకున్నారు.అమెరికా యూనివర్సిటీలకు అప్లికేషన్ చేసే విధానాన్ని భారతదేశంలో తొలిసారి ఎండ్-టు-ఎండ్ ప్రాసెస్ గా రూపొందించిన వ్యక్తిగా యశ్ ప్రత్యేక గుర్తింపు పొందారు.480కు పైగా అమెరికన్ యూనివర్సిటీలకు స్వయంగా వెళ్లి సంబంధాలు ఏర్పరచుకున్నారు.

యశ్ వీరగోని వ్యాపారం అంటే కేవలం ఒక రంగానికి పరిమితం కాదు.విద్యతో మొదలైన ఆయన ప్రయాణం టూరిజం, ఎడ్యుకేషన్ లోన్స్,హెల్త్ కేర్,రియల్ ఎస్టేట్, ఫ్యాషన్,ఫుడ్ ఇండస్ట్రీ వరకు విస్తరించింది.అమెరికాలో దావత్ రెస్టారెంట్ ద్వారా అసలైన భారతీయ రుచిని పరిచయం చేస్తూ తన ప్రత్యేక బిర్యానీ మసాలాను ఈస్ట్ కోస్ట్ లోని ను12 రాష్ట్రాలకు చేరవేశారు.ఫ్లై హై టూరిజం ద్వారా దేశీయ,అంతర్జాతీయ ప్రయాణాలకు విశ్వసనీయమైన బ్రాండ్ గా నిలిచారు.ఫ్లై ఐ ఎడ్యుకేషన్ ద్వారా 16 ప్రముఖ బ్యాంకులతో కలిసి విద్యార్థులకు ఆర్థిక భరోసాను కల్పించారు.యు.ఎస్.ఎ లో ఫ్లై హై కన్సల్టెన్సీ ద్వారా స్టాఫింగ్ మరియు రిక్రూట్మెంట్ రంగంలో కూడా తనదైన ముద్రవేశారు.వ్యాపారంతో పాటు సమాజానికి తిరిగి ఇవ్వాలనే భావన ఆయన వ్యక్తిత్వంలో భాగం.విరాట్ ఫౌండేషన్ ద్వారా బాలికల విద్య, రక్తదాన శిబిరాలు,ఆహార పంపిణీ, ఆర్గాన్ డొనేషన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాది మందిలో మార్పును తీసుకొచ్చారు.

ముఖ్యంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆర్గాన్ డొనేషన్ అవగాహన కార్యక్రమాల ద్వారా 3,000కు పైగా ప్రతిజ్ఞలు సాధించడం ఆయన సామాజిక నిబద్ధతకు నిదర్శనం.విజయాల మధ్య కూడా ఆయన జీవితంలో క్రికెట్ కు ప్రత్యేక స్థానం ఉంది.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అండర్-16 స్థాయిలో ఆడిన అనుభవం నుంచి,అమెరికాలో మస్సాచూ సెట్స్ స్టేట్ క్రికెట్ లీగ్ లో ప్రాతినిధ్యం వహించే వరకు క్రికెట్ ఆయనకు క్రమశిక్షణ,టీమ్ స్పిరిట్ నేర్పింది.అదే క్రమశిక్షణ ఆయన వ్యాపారాల్లో కూడా ప్రతిబింబిస్తుంది.




## విజన్ ఉంటే ప్రపంచమే వేదిక

### యశ్ వీరగోని - ఫ్లై హై సీఈవో

విదేశాలకు వెళ్లి చదువుకోవాలి,ఉద్యోగం సాధించాలి అనే విద్యార్థుల కోసం పుట్టిందే ఫ్లై హై..తన అనుభవించిన కష్టాలు ,అనుభవాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభ మార్గంలో విదేశీ విద్య అభ్యసించాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశం అన్నారు.యువత ఏదైనా ఒక గోల్ పెట్టుకొని ముందుకు సాగాలని,కష్టాలు చుట్టుముట్టిన దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు.తాను మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చానని ఎన్నో కష్టనష్టాలు అనుభవించానని తెలిపారు.మనకు నచ్చిన రంగంలో ప్రయత్నిస్తే విజయం సాధించవచ్చని తెలిపారు.

# రోగులకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నల్లబెల్లి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం నల్లబెల్లి మండలం మేడిపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి వైద్యసేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ను తనిఖీ చేసి, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమయపాలన పాటించాలని సూచించారు. ఫార్మసీ విభాగంలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను పరిశీలించి, అవసరమైన ఔషధాలు ఎల్లప్పుడూ సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ల్యాబ్లో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలు తెలుసుకొని, రోగులకు తక్షణ నిర్ధారణ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని





సూచించారు. మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలు ఆరోగ్య కేంద్రంపై ఆధారపడుతున్నందున, సిబ్బంది అంకితభావంతో పనిచేసి ప్రతి రోగికి సానుభూతితో సేవలందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పీహెచ్సీ పరిధిలోని రాంపూర్ గ్రామంలోని సబ్సెంటర్ను కూడా పరిశీలించి, అక్కడి మౌలిక సదుపాయాలు, సేవల అమలు పరిస్థితిని సమీక్షించారు. గర్భిణీ స్త్రీలు, చిన్నారులు మరియు వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, తల్లీబిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాల ప్రయోజనాలు గ్రామీణ ప్రజలకు సమర్థవంతంగా చేరేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట పీహెచ్సీ వైద్య సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







# మెగా వైద్య శిబిరం సక్సెస్!

### శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరిష్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 21(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం సందర్శించారు. హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ముల్కనూర్ మోడల్ స్కూల్లో నిర్వహించిన శిబిరంలో ఓపీ నమోదు, విభాగాల వారీ సేవలను పరిశీలించారు. 8 విభాగాలకు చెందిన 14 మంది స్పెషలిస్టు వైద్యులు సేవలు అందించారు. మొత్తం 863 మందికి వైద్య సేవలు అందించగా, 89 ఎక్స్రేలు, 40 ఈసీజీలు, 310 ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. 30 మందిని మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం, జీఎంహెచ్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. రూ.5 లక్షలకుపైగా విలువైన మందులు పంపిణీ చేశారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు మండల కేంద్రంలోనే అందుబాటులోకి తేవడమే లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో అప్పయ్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, వైద్యాధికారులు డా. రెహమాన్, డా. రాజశేఖర్, డా. జోష్ణ, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ

**ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు**

**తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశం**

హనుమకొండ జిల్లా సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: బాలల హక్కుల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ , విద్యా, వైద్యారోగ్య, కార్మిక, పోలీస్ శాఖల అధికారులు, బాలల న్యాయ మండలి, చైల్ వెల్ఫేర్ కమిటీ తో నిర్వహించిన సమీక్షా సమావేశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ సందర్శనలో ఆనేక సమస్యలు గుర్తించామని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమ య్యారని, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం లేదని, హనుమకొండ, వరంగల్ డీఈవోలు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో గర్భిణీలు, బాలింతలు, ఇమ్యూనైజేషన్ స్టేటస్ వివరాలను అందించాలని హనుమకొండ డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్యను ఆదేశించారు. బాలల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా బాల్య వివాహాలు చేసే కుటుంబాలను ముందుగానే గుర్తించి వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని, బాల్య వివాహాలపై నివేదికను అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారులను ఆదేశించారు. త్వరలో బాల్య వివాహ నిషేధ చట్టంపై, బాల్య వివాహాల నిర్మూలనపై, పోక్సో చట్టం పై పెద్ద ఎత్తున అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని అన్నారు. సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో బాలల కోసం ప్రత్యేకంగా స్టూడెంట్ వెల్నెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీని ద్వారా వారి మానసిక వికాస స్థాయిలను గుర్తించి అవసరమైన వారికి ఆత్మస్థైర్యాన్ని కల్పించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బాలల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు బృందాలుగా మూడు జిల్లాల్లో పర్యటించిన సందర్భంగా వారు గుర్తించిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. బాలల పరిరక్షణ కమిటీ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ జ్ఞాపికను అందజేశారు.



సమీక్షా సమావేశంలో కమిషన్ సభ్యులు మరిపల్లి చందన, బండి అపర్ణ, కంచర్ల వందన గౌడ్, వచన్ కుమార్, ప్రేమలత అగర్వాల్, డీఆర్వో వైవీ గణేష్, ఆర్జేడీ ఝాన్సీ లక్ష్మీ బాయి , జిల్లా సంక్షేమ అధికారులు విశ్వజ, మల్లీశ్వరి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, అడిషనల్ డీసీపీ ఎన్ రవి, భూపాలపల్లి ఆడిషనల్ ఎస్పీ నరేష్, చైల్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ లు అనిల్ చందర్ రావు, వసుధ, బాలల న్యాయ మండలి సభ్యులు డాక్టర్ కే గోపికా రాణి, ఎం సుభాష్, ఇంచార్జి డిసిపివోలు ఎస్ ప్రవీణ్ కుమార్, ఉమ, చైల్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, జి తిరుపతి, కార్మిక శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకేరు వాగు నుండి ఆగని అక్రమ ఇసుక దందా



తొర్రూర్ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూరు పట్టణ కేంద్రానికి ఆకేరు వాగు నుండి అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది. దీనంతటికి కారణం అధికారులు అండదండలు మెండుగా ఉండడమే ఈ దందాకు, కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. శనివారం సుమారు మూడు గంటల ప్రాంతంలో, తొర్రూరుకు అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్న రెండు ట్రాక్టర్లను రెవెన్యూ సిబ్బంది పట్టుకొని తొర్రూర్ తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ ఆక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు లేకుండానే, ఇసుక రవాణా కొనసాగిస్తున్నాయి. అధికారులు, నెంబర్ ప్లేట్లు లేని బండ్లపై పూర్తి వివరణ ఇవ్వలేని పరిస్థితిలో తర్జనభర్జన అవుతున్నారు. అక్రమ దందా ఆపలేని స్థితిలో అధికారులు ఉన్నారని వదంతులు వినిపిస్తున్నాయి. కానీ స్థానిక ప్రజలు మాత్రం ఇది నిజమే అంటున్నారు. ఇసుక ట్రాక్టర్లు అధికారులకు చిక్కిన ప్రతిసారి ఫైన్ ల పేరుతో ఇసుక మాఫియాకు ఉదాసీనేతగా, ఉండడం మూలంగానే ఆకేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణా తొర్రూర్ పట్టణ కేంద్రానికి వ్యవసాయ ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని వినికిడి. అధికారుల అండదండల మూలం గా ఇసుక అక్రమార్కులు, పెట్రేగిపోతున్నారు. ఇసుక అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోకుండా, చూసి చూడనట్టు విని విననట్టు, పై అధికారుల నుండి ఒత్తిడి వచ్చినప్పుడే, తూతూ మంత్రంగా చర్యలు చేపట్టడం అధికారులకు ఆనవాయితీగా మారిందని, దీని మూలంగా అక్రమ ఇసుక వ్యాపారం చేసే ఇసుక మాఫియా తన ఇష్టానుసారంగా పగలు రేయి తేడా లేకుండా పట్టణా కేంద్రానికి నిరంతరం అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని స్థానికులు బావాటంగా చర్చించుకుంటున్నారు.

**తొర్రూరు పట్టణ కేంద్రానికి ట్రాక్టర్లతో ఇసుక రవాణా**

**అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కార్యాలయానికి తరలించిన రెవెన్యూ సిబ్బంది**

**నెంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్లు, అక్రమ ఇసుక రవాణాతో సొమ్ము చేసుకుంటున్న ఇసుక సూరులు**

**పట్టపగలే అక్రమ ఇసుక రవాణా, ఫైన్ లు కట్టించి పంపిస్తున్న రెవిన్యూ అధికారులు**

**ఆకేరు వాగు నుండి అక్రమ ఇసుక దందా ఆగేది ఎన్నడు?**

**జిల్లా ఉన్నతాధికారులు, దృష్టిసారించాలని కోరుతున్న స్థానిక ప్రజలు**



### అక్రమ ఇసుక రవాణా చేసే అక్రమార్కులపై చర్యలు తీసుకుంటాం

ఈ అంశంపై స్థానిక తహసిల్దార్ శ్రీనివాసును సూర్య డివిజన్ ప్రతినిధి వివరణ కోరగా , రెండు ట్రాక్టర్లు పట్టుకున్నది వాస్తవమేనని, ఈ ట్రాక్టర్లు ఒకటి కొమ్ములవంచ గ్రామానికి చెందిందని మరొకటి బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందినదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆ ట్రాక్టర్ యొక్క నెంబర్ ప్లేట్లను క్లియర్గా వెరిఫై చేస్తామని, అవి తప్పు అని తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో తెలిపారు.



### జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న స్థానికులు

తొర్రూర్ పట్టణ కేంద్రానికి, గత కొంతకాలంగా నిరంతరం ఇసుక అక్రమార్కులు ధనార్జన ధ్యేయంగా అక్రమ దందా కొనసాగిస్తున్నారని, అక్రమార్కులను నిలవరించడంలో అధికారులు విఫలం చెందారని, ఈ అంశంపై జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ చేపట్టి, అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై దానికి కొమ్ముకాస్తున్న అధికారులపై తగు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




# హైదరాబాద్‌లో రైతుబడి అగ్రి షో

### షో లో పాల్గొన్న భూపాలపల్లి జిల్లా రైతులు

భూపాలపల్లి, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:జిల్లాలోని కాటారం డివిజన్ పరిధిలో ఉద్యాన పంటలను సాగు చేస్తున్న రైతులకు ఆధునిక వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎ. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 50 మంది రైతులను శనివారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న రైతుబడి అగ్రి షోకు తీసుకువెళ్లారు.అగ్రి షోలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను రైతులు సందర్శించి, వ్యవసాయ రంగంలో అమలవుతున్న ఆధునిక సాంకేతిక పద్ధతులు, యాంత్రీకరణ విధానాలపై వివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం, స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్స్, ఆధునిక విత్తనాల ఎంపిక, సమతుల్య ఎరువుల వినియోగ విధానాలు, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే సాంకేతికతలపై అవగాహన పొందారు.పంట సంరక్షణలో ఉపయోగించే డ్రోన్లు, ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, విత్తన కంపెనీల ప్రదర్శనలు రైతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ పొలాల్లో అమలు చేయాలని రైతులు ఆసక్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎ. సునీల్ కుమార్ మాట్లాడుతూ, రైతులు ఆధునిక సాంకేతికతను అవలంబిస్తే తక్కువ వ్యయంతో అధిక



దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఇలాంటి అగ్రి షోలు రైతులకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మహాదేవపూర్ ఉద్యాన అధికారి వై. మణి, విస్తరణ అధికారి రామ్ దాస్తో పాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.








### జిల్లా అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఇనగాల



హనుమకొండ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు 'సంఘటన్ సృజన్ అభియాన్' ద్వారా నియమితులైన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి హిల్స్ వద్ద గల హరిత రిసార్ట్లో ఈ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ప్రధాన అతిథులు గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు తో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువులను మోతాదులోనే వాడాలి



వరంగల్ , ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: రసాయన ఎరువులను తగు మోతాదులోనే వాడాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రైతులకు సూచించారు. శనివారం నల్లబెల్లి మండలం కొండాయిలపల్లి గ్రామంలో మిర్చి రైతులకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, లేదంటే భూసారం దెబ్బతిని పంటలు పండే పరిస్థితి ఉందన్నారు. మిర్చి సాగు చేసిన రైతులు కోత అనంతరం మార్కెట్ తీసుకువచ్చేటప్పుడు తేమ లేకుండా చూసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ వ్యవసాయ మార్కెట్ కు రైతులు మిరప తీసుకువచ్చేటప్పుడు శాస్త్రవేత్తలు సూచించిన విధంగా నాణ్యమైన సరుకును తీసుకు వచ్చినట్లయితే మార్కెట్లో మంచి ధర పలకడానికి, రకాల వారీగా ధరలను కూడా ఎలక్ట్రానిక్ బోర్డుల పైన డిస్ప్లే అయ్యే విధంగా ఏర్పాటు చేస్తారని అన్నారు. రైతులు ధర విషయంలో ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. నాణ్యమైనటువంటి మిర్చిని మార్కెట్ కి తీసుకురావాల్సిందిగా కోరారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ రాజకుమార్ మాట్లాడుతూ విదేశాలకు ఎగుమతి చేయడానికి పాటించవలసిన నాణ్యత ప్రమాణాల గురించి, మిర్చి ఆరబెట్టేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు,

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**ధర విషయంలో రైతులు**

**ఎలాంటి ఆందోళన చెందవద్దు**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




అధిక దిగుబడికి రైతులు పాటించవలసిన మేలైన సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అదేవిధంగా జిల్లా యంత్రాంగం మార్కెటింగ్ శాఖ ఉద్యాన శాఖ మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతులు మిర్చిని మార్కెట్లకు తీసుకువచ్చే ముందు సూచనలు పాటించవలసిందిగా కోరారు. నాణ్యత ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని మిర్చి బస్తాలను 49 కిలోల లోపు భర్తీ తీసుకు రాగలరు. తేమతో కూడిన మిర్చిని అమ్మకమునకు మార్కెట్ కు తీసుకువచ్చినట్లైతే అట్టిమిర్చి రంగు మారి కాయ నాణ్యత లోపిస్తుందని వ్యాపారస్తులు అట్టి మిర్చి కొనుగోలు చేయడానికి తిరస్కరిస్తారని తెలిపారు. అటువంటి మిర్చి సరైన ధర రాక రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున మిర్చిలో తేమశాతం 10 నుండి 12 శాతం ఉండే విధంగా చూసుకుని తీసుకురావాలన్నారు. మిర్చి నుండి



తాలు మిర్చిని మరియు పండు కాయ వేరు చూసి తీసుకొచ్చినట్లైతే మార్కెట్లో పోటీ ధర పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ,గ్రామ సర్పంచ్ ఎరూకల స్వప్న ,జిల్లా వ్యవసాయ అధికారులు అనురాధ, అగ్రికల్చర్ ఆఫీసర్, జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాసరావు జిల్లా మార్కెట్ ఆఫీసర్ సురేఖ ,ఛాంబర్ ఆఫ్ కామర్స్ రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ సభ్యులు ,మండల పరిషత్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజకుమార్, డివిజన్ అగ్రికల్చర్ ఆఫీసర్ దామోదర రెడ్డి, ఉద్యాన అధికారి టెక్నికల్ సి రాకేష్, ఉద్యాన అధికారిని జ్యోతి , అగ్రికల్చర్ ఆఫీసర్ రజిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్ (సూర్య): నిరుపేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని మాజీ ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా చిల్పూర్ మండలం శ్రీపతిపల్లిలో శనివారం ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. అనంతరం ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేద ప్రజల సొంత ఇంటి కల వాస్తవ రూపం దాలుస్తున్నాయని పేదల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్ల రూపాయలతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ

**నిరుపేదల సొంతింటి కలను**

**నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**మాజీ ఉప ముఖ్యమంత్రి,**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

నిర్మాణ దశల్లో ఉన్నట్లు తెలిపారు. 85శాతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు. నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని పేర్కొన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మరొక 3,500 ఇందిరమ్మ ఇల్లు రాబోతున్నాయని తెలిపారు.ఈసారి ప్రభుత్వం లబ్ధిదారులకు కొన్ని వెసులుబాటులు కల్పించిందని అందులో అనుమతులు రాకముందే బేస్మెట్ కట్టుకున్న వాళ్లకు, గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి బేస్మెట్ వరకే నిర్మాణం చేసుకున్న వారికీ సైతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు అందుకు సంబందించిన జీవో నెంబర్ 96ను కూడా నిన్ననే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని వెల్లడించారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయి బేస్మెట్ లెవల్ కట్టుకున్న వారికీ 4లక్షలు, రూఫ్ లెవల్ నిర్మాణం అయిన ఇంటికి 3లక్షల ఆర్థిక సహాయం అందించే విధంగా వెసులుబాటు కల్పించిందని తెలిపారు. రానున్న మూడేళ్లలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్, స్థానిక మండల నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, రంగు రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ 5వ వార్డు కౌన్సిలర్ గొడుగు రజిత నాగరాజ్



పరకాల, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బిఆర్ఎస్ పార్టీ 5వ వార్డు కౌన్సిలర్ గొడుగు రజిత నాగ రాజ్ శనివారం పర కాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. వీరితో పాటు 5వ వార్డుకు చెందిన వేల్పుల రామచందర్, అవనిగడ్డ హిమవంతు, జట్టబోయిన సందీప్, బొజ్జం సాగర్, అల్లే రాజేష్, బొజ్జం సిద్ధూ, గొడుగు రాజేష్ తదితరులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.









## పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన

# మహనీయుడు సంత్ సేవాలాల్

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి  కొండా సురేఖ అన్నారు. సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని వరంగల్ పరిధి 19 వ డివిజన్ కాశీబుగ్గ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి పాల్గొని బంజారాలతో  కలిసి నృత్యాలు చేసి  సంత్ సేవాలాల్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి డోలు వాయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డిటిడిఓ  నారాయణ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమం లో మంత్రి మాట్లాడుతూ మహిళలు, పీడిత వర్గాల సమానత్వం కోసం సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకం  ఆచరణీయమని అన్నారు  బంజారా బిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారి అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. సత్యం, అహింస, మానవత్వం, సమానత్వానికి ఉన్నతమైన నైతిక విలువల సందేశాన్ని వ్యాప్తి చేయడం ద్వారా సమాజంలో నూతన చైతన్యాన్ని నింపారని, ఆయన స్ఫూర్తిదాయకమైన జీవితం దేశ ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడు చూపిన శాంతి మార్గాన్ని, ఆయన బోధించిన జీవన విలువలను మనసారా స్మరించుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. బంజారాల ఆరాధ్య దైవం గురువు సంత్ సేవాలాల్ అని ఆయనను  జగదాంబ మాత అంశంగా బంజారాలు భావిస్తారని తెలిపారు.  తన జీవితాన్ని సమాజ సేవ కోసం అంకితం చేశారని ఆయన చేసిన సామాజిక సేవలు సంస్కరణలు అనేకం అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మిక గురువే కాదని బంజారాల జాతిని చైతన్యం చేసిన గొప్ప మహనీయుడని అన్నారు. ఆ కాలంలో ఉన్న మూఢనమ్మకాలను జంతు బలులను తీవ్రంగా వ్యతిరేకించారని, జీవ హింస మహా పాపం అని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మద్యపానం ధూమపానం మనిషి తో పాటు గా  కుటుంబాలను నాశనం చేస్తాయని వాటిని విడనాడాలని సేవాలాల్ సూచించారని తెలిపారు. వందల సంవత్సరాల క్రితమే మహిళలకు సమాన గౌరవం ఇవ్వాలని వారిని గౌరవించాలని  ప్రబోధించిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని అన్నారు. ఆయుర్వేదం పట్ల అవగాహన ఉండడం వల్ల ప్రకృతి వైద్యం తో అనేక మందిని రోగాల నుండి విముక్తి కలిగించారని తెలిపారు. నగరం లో బంజారాల కోసం సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణం తో పాటు కమ్యూనిటీ



హాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు ఇందుకోసం జిల్లా కలెక్టర్, మేయర్ లతో చర్చించి ఏర్పాటు కు సహకరిస్తామని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ క్రమం లో అక్కడే సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేస్తే  బాగుంటుందని, బంజారాలకు గిరిజనులకు రెండు పడకల గదుల ఇళ్ళను అందజేయడానికి బంజారా ప్రతినిధులు రాతపూర్వకం గా వినతి పత్రం అందజేస్తే పరిశీలిస్తామని తెలిపారు. గతం లో ఖమ్మం రోడ్డు ప్రాతం లో దొంగిలించబడ్డ విగ్రహం కు సంబంధించి అట్టి చర్యకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని ఏ సి పి ను ఆదేశిస్తున్నట్లు తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అని,సంత్ సేవాలాల్ కేవలం బంజారాలకే  కాకుండా అన్ని వర్గాల ప్రజల కోసం సేవలు అందించారని అన్నారు. సంపద కంటే సంస్కారం ముఖ్యమని, అధికారం కంటే ఆదర్శం ప్రధానమని సూచించారని మేయర్ అన్నారు. ఈ సందర్భం గా బంజారా ప్రతినిధులు మంత్రి, మేయర్ అధికారులు కార్పొరేటర్ లు మీడియా ప్రతినిధులను బంజారాల  సంప్రదాయ తలపాగాలను ధరింపజేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమం లో కార్పొరేటర్ లు పోశాల పద్మ, ఓని స్వర్ణలత భాస్కర్, వస్కుల బాబు, బాల్నే సురేష్, చింతాకుల అనిల్ కుమార్, ఆర్ డి ఓ సుమ, ఏ సి పి శుభం, ట్రైనీ ఐ పి ఎస్ మనీషా,తహసీల్దార్ శ్రీకాంత్ బంజారా ప్రతినిధులు మోతీ నాయక్  బాలాజీ  తదితరులు పాల్గొన్నారు

# పేదవాడి ఆత్మగౌరవ ప్రతీకలు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం**

**సంగెం మండలం కొత్తగూడెం గ్రామంలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**





పరకాల, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: పేదల కళ్ళల్లో  ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం సంగెం మండలం కొత్తగూడెం  గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి  పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.





# సేవాలాల్ మార్గమే మన మార్గం కావాలి

## ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య:సేవాలాల్ మార్గమే మన మార్గం కావాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా గిరిజన భవన్లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముందుగా కొబ్బరికాయ కొట్టి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే






నాయిని మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప తాత్వికవేత్త, సామాజిక సంస్కర్త, గోర్ బంజారా జాతి ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. నాటి హైదరాబాద్ రాజ్యంలో బంజారాల వర్తక వ్యాపారాలకు స్వేచ్ఛ కల్పించాలని, పశువుల మేతకు ఎలాంటి అడ్డంకులు లేకుండా జీవించే హక్కు కల్పించాలని సేవాలాల్ మహారాజ్ కోరిన విషయాన్ని వివరించారు. ఆయన విజ్ఞప్తిపై నిజాం రాజు బంజారా హిల్స్ ప్రాంతాన్ని ఇనాం గా ఇచ్చి, స్వేచ్ఛగా వినియోగించుకునే హక్కు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఓ రమేష్ రాథోడ్, జిల్లా అభివృద్ధి అధికారి ప్రేమలత, వి.ఎన్. నాయక్, జై సింగ్ రాథోడ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు బంక సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# మచ్చాపూర్ లో ఉచిత వైద్య శిభిరం



గీసుగొండ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మాచ్చాపురం గ్రామంలో వరంగల్ లోని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అనంతుల అన్వేష్ అధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం నిర్వహించారు.ఈ సందర్భం గా సీజనల్ వ్యాధులు ప్రభల కుండా జాగ్రత్తలు పాటించాలని,అదే విదంగా థైరాయిడ్, డయాబేటిక్ రోగులకు పరీక్షలు నిర్వహించడంతో పాటు వంద మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్య కృష్ణ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్క దయాసాగర్, జాతీయ కౌన్సిల్ మెంబెర్ అనంతుల రమేష్ గౌడ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్,జూలూరు రాజు గౌడ్,వల్లుల రవీందర్ గౌడ్,సిబ్బంది బుర్ర గీత, సురేష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పరశురాం పల్లి సర్పంచ్



గణపురం రూరల్, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య: పరశురాంపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్య, రమాదేవి దంపతుల కుమారుడు ఎర్రం రాజుకుమార్ శశిప్రియ వివాహానికి పరుశురాంపల్లి గ్రామ సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట చెన్నబోయిన రాజు,ఇట్టవేని బాలరాజు,చెన్నబోయిన కృష్ణ,చెన్నబోయిన కిరణ్,ఉడుత పెద్ద ఐలయ్య,ఉడుత శ్రీధర్,ఉడుత రమేష్,కుక్కముడి శంకర్ ,ఎర్రగోల్ల రాజు లు ఉన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి



### పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణం నా హయాంలో జరగడం అదృష్టంగా భావిస్తున్నా ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో నిర్మించిన హనుమకొండ పాలిటెక్నిక్ కళాశాల నేడు నా హయాంలో ప్రత్యేకంగా 28 కోట్ల నిధులను కేటాయించి నూతన భవనాలను ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు .శనివారం 11 వ డివిజన్ పరిధిలోని పాలిటెక్నికల్ కళాశాల, మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే నాయిని పరిశీలించారు. వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్న కళాశాల పనులపై అధ్యాపకులు, విద్యార్థులు తమ సంతోషాన్ని స్వాగత రూపంలో తెలిపారు. పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కళాశాల భవనంతో పాటుగా మరిన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.గత వర్షాలకు బాలికల గదులకు నీరు చేరిందని తెలుసుకున్న ఎమ్మెల్యే సంబధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ లో మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాల బాలికలతో మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ, పురుష



బేధాలు లేవని పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఉత్తమ చదువుకు నేనెప్పుడూ సహకారం అందిస్తాను అని ఎమ్మెల్యే తెలిపారు. మున్నూరుకాపు భవనం గ్రౌండ్ లెవల్ పనులు పూర్తైన క్రమంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, దేవరకొండ సురేందర్,డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్,సంగీత్ నాయకులు కమల్,ఝాన్సీ,మాలతి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన గాంధీనగర్ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న

గోవిందరావుపేట, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామంలో ఇషా కేర్ హాస్పిటల్ వారి సహకారంతో గాంధీనగర్ గ్రామపంచాయతీ ఆవరణములో ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. గాంధీ నగర్ గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న క్యాంపును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల వెంకన్న మాట్లాడుతూ మారుమూల గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత వైద్యం అందించడానికి ముందుకు వచ్చిన ఇషా కేర్ హాస్పిటల్ యాజమాన్యానికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 160 మంది రోగులను వైద్యులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వల్లపు మహేష్, వార్డు సభ్యులు తేజవత్ హుని లకావత్ ఈర్య, కూరాకుల సురేష్, మాలోత్ శంకర్ కార్యదర్శి భారతి ఇషా కేర్ డాక్టర్ ప్రేమ్ సింగ్, వేణు,



ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.







### శ్రీ పద్మావతి శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దాతల ఆధ్వర్యంలో

# మహా అన్నదాన కార్యక్రమం

### భక్తులతో కిటకిటలాడిన అన్నదాన ప్రాంగణం

### ఒక్క ప్రాంతాలలో ప్రత్యేక భోజన ఏర్పాట్లు



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 21 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో శ్రీ పద్మావతి శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో దాతల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఘనంగా సాగింది.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఒక్క ప్రత్యేక ప్రాంతాలలో భోజనం ఏర్పాటు చేసి, క్రమబద్ధంగా ప్రతి శనివారం అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. దాతలసమన్వయంతో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా జరుగుతుంది. భక్తులు దేవాలయం నిర్వాహకులను అభినందించారు.

# అర్హులైన వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలి



చిట్యాల, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్: అర్హులైన వితంతువు, దివ్యాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పింఛన్లు ఇంది రమ్మ ఇండ్లను మంజూ రు చేసి ఆదుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వికలాంగులకు హాస్పిటల్ కు పోవడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని, వితంతువులు భర్తను కోల్పోయి కుటుంబాన్ని పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోలేక అన్యాయం చేశారని, ఈ ప్రభుత్వం అయినా పట్టించుకోని అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరి చేయాలని తెలిపారు.

# మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలి



## చిల్పూర్ గుట్ట ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు 10 లక్షల ఎంజిఎన్ ఆర్ఇజిఎస్నిధులతో మహిళ గ్రామైక్య సంఘం భవన నిర్మాణ పనులకు చిల్పూర్ గుట్ట ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు, సర్పంచ్ మోటం రాజు శనివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీధరరావు మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే అసాధ్యమనేది లేదని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఒక మహిళా ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబం ఎదుగుతుందని అన్నారు. అందుకేరాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలనే సంకల్పంతో పలు మహిళ సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టిందని తెలిపారు.సంఘం భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుమల్ రెడ్డి, ఏపీఎం పిట్టల నరేందర్,ఉప సర్పంచ్ నాయిని రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు నల్ల ఎల్లయ్య,సీనియర్ నాయకులు ఎడ్లయాదగిరి, మోటంశ్రీనువాస్, జె.రాజయ్య, ఎం.మొగిలి, జి. రమణ రెడ్డి, ఎస్.నర్సయ్య,



కె.కిష్టయ్య, ఎండీ.యాకుబ్, ఎ.శ్రీనివాస్, ఎన్.సురేష్, జె.వెకటయ్య, ఇల్లందుల వెంకటస్వామి, సీసీరజని,సంఘం అధ్యక్షురాలు ప్రవళిక, వీవోఏ మంజుల, రమాదేవి, మాధవి, కోమల సునీతా, సబితా, రమ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్ (సూర్య):మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలో శనివారం జరిగిన పలు వివాహ శుభాకార్యలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఈ.ఆర్.ఎల్ గార్డెన్స్ లో జరిగిన కత్తెరశాల ఎల్లయ్య కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం స్టేషన్ ఘనపూర్ మండలం జిట్టేగూడెం గాలిగుట్ట తండా గ్రామానికి చెందిన లావుడ్య రాందాస్ నాయక్ కుమారుని రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు, సర్పంచ్ బాలునాయక్,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, భూక్య స్వామి నాయక్ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ




మల్హర్, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నేషనల్ హుమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు జ్యోతిశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా హుమన్ రైట్స్ అధ్యక్షులు వీరమనేని సంపత్ రావు ఆధ్వర్యంలో కళాశాలలోని 80 మంది విద్యార్థులకు పరిక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్తులు క్రమశిక్షణతో, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో హుమన్ రైట్స్ జిల్లా సెక్రటరీ రాజేందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు మంజూల రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ తిర్రి అశోక్, ప్రసాద్, కుమార్, రాజబాపు, అశోక్, నాగరాజు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి ఎంపీడీవో - వి.కృష్ణవేణి



గీసుగొండ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవటానికి సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు సమన్వయంతో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకోవాలని గీసుకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెన్న క్రిష్ణవేణి అన్నారు.ఎంపీడీఓ కార్యాలయంలో వార్డు సభ్యుల ఐదురోజుల శిక్షణ ముగింపు కార్యక్రమములో ఆమె శనివారం పాల్గొన్నారు.వార్డు సభ్యులకు శిక్షణ ధ్రువీకరణ పత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పనుల గుర్తింపు చేసి ప్రాధాన్యత క్రమములో పనులకు తీర్మానం చేయాలన్నారు.గ్రామ సభలు,ఇతర సమావేశాలు,తీర్మానాలపై అవగాహన కొరకు శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో సూపర్ డెంట్ కమలాకర్,టిఓటి లు శంకర్ రావు, శ్రీధర్,సీనియర్ అసిస్టెంట్ షాజహాన్ వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటది

### సర్పంచ్ బండారి నర్సింగం

మల్హర్, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్రావుపల్లి గ్రామానికి చెందిన జోడు వెంకటస్వామి కుమార్తె జోడు అక్షిత ఇటీవల అనారోగ్యంతో మరణించగ శనివారం జరిగిన అక్షిత దశదినకర్మ కార్యక్రమానికి పెద్దతూండ్ల సర్పంచ్ బండారి నరసింగం వార్డు సభ్యులు బియ్యని రాజమౌళి, జంబోజు సంధ్యారాణి రవీందర్, తాటికొండ కేశవ చారి, బియ్యని శ్రీవాణి కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆర్థిక సాయం చేశారు. అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి అక్షిత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగడ సంతాపాన్ని తెలియజేశారు.



# ఓసిపి దుమ్ముతో రోగాల బారిన పడుతున్నాం

### 500 మిట్లర్ల డేంజర్ జోన్

### నివాస గృహాలను సేకరించాలి

### కాలయాపన చేస్తే ఊరుకోం

### తాడిచెర్ల ఓసీ పనులు అడ్డుకున్న భూ నిర్వాసితులు



మల్హర్, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లోని టిఎస్ జెన్కో బ్లాక్ 01 గని నుండి వెదజల్లె దుమ్ము దూలీతో అస్తామా, దగ్గు, దమ్ము తదితర అంతుచిక్కని రోగాల బారిన పడుతున్నామని టిఎస్ జెన్కో ఓసిపి కి 500 మిట్లర్ల డేంజర్ జోన్లో ఉన్న నివాస గృహాలను సేకరించి సురక్షిత ప్రాంతాలకు తరలిం చేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని శనివారం తాడిచెర్ల నిర్వాసితులు, మహిళలు పెద్ద ఎత్తున ఓసిపి మైన్ ఆవరణలోకి దూసుకెల్లి పనులు



అడ్డుకున్నారు. గత పదేళ్లుగా తమ గృహాలను సేకరిస్తామని మభ్యపెడుతూ ఓసిపి దుమ్ము దూలీలో నెట్టుతూ రోగాల బారిన పడేలా జెన్కో అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లుగా సర్వేలు, నోటిఫికేషన్ల పేరుతో కాలం వెల్లదీస్తూ తమ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక తమ ఇళ్ల సేకరణకు కాలయాపన చేస్తే ఊరుకోబోమని చావో రేవో తేల్చుకూంటామని మహిళలు ఓసిపి మైన్ లోకి దూసుకెల్లారు. సుమారు 5 గంటలకు పైగా ఓసిపి పనులు సాగనివ్వకుండా అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న కాటారం సిఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్ లు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ లు నిర్వాసితులకు నచ్చచెప్పి ఈ నెల 23 న ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జెన్కో సిఎండి తో సమావేశం ఏర్పాటు చేపించి మనం పడుతున్న ఇబ్బందులు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెల్లి పరిష్కారానికి కృషి చేస్తానని అందుకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సైతం సానుకులంగా స్పందించినట్లుగా సర్పంచ్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున డేంజర్ జోన్ నిర్వాసితులు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహాదేవపూర్ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలం లోని సూరారం పెద్దంపేట మహాదేవపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం సాయంత్రం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ తెలిపారు. మహాదేవపూర్ సూరారం పెద్దంపేట. సబ్ స్టేషన్ల మరమ్మత్తుల దృష్ట్యా సాయంత్రం 3 గంటల 30 నిమిషాల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావునఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో కోరారు.

## 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి




గీసుగొండ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని మోడల్ స్కూల్ టీచర్స్ కోరారు.తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల వంచనగిరిలో శనివారం టీఎస్ (ఎంఎస్టిఎఫ్) తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్) క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించి,కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సునీత,జిల్లా కన్వీనర్లు నీలాద్రి,మంజుల,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో బారీ చేరికలు



### కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సీతక్క

మంగపేట, ఫిబ్రవరి 21, సూర్య (మేజర్ న్యూస్ ):మండలంలోని పలు గ్రామాల్లో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పర్యటించారు. ఈ నేపథ్యంలో మాజీ సొసైటీ చైర్మన్ తోట రమేష్ ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన పార్టీ చేరికలకి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికి అండగా ఉంటామని అన్నారు. ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం తోట రమేష్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా సీతక్క కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాం రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, ములుగు జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కర్రి నాగేంద్ర బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సాంబయ్య, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,



పార్టీ నాయకులు ఇందారపు లక్ష్మణ్ రావు మరియు ఉండవల్లి రమేష్, ఇందారపు నాగ భాస్కర్, కునారపు చంటి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేసిన సర్పంచ్ గౌతం



మరిపెడ,ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మండలం నీలికుర్తి గ్రామంలోని అంగన్వాడి 1,2 కేంద్రాలను సర్పంచ్ తొట్టి గౌతం శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రాలలోని రికార్డులు,స్టాక్ రిజిష్టర్లు తనిఖీ చేశారు. గర్భిణులు,బాలింతలు, పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పాలు,గుడ్లు, బాలామృతం,ఎంతమంది పిల్లలు ఉన్నారు, అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.అలాగే పోషకాహారం పంపిణీ విధానం,పరిశుభ్రత,మౌలిక వసతులు,కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు,ఆట పరికరాలు అందుబాటులో ఉన్నాయా,లేదా అని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని చిన్నారుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గౌతం మాట్లాడుతూ పిల్లలకు అక్షర జ్ఞానంతో పాటు ఆటపాటలు నేర్పించాలన్నారు. చిన్నారులకు పూర్వ విద్యతో పాటు శారీరక మానసిక ఎదుగుదలకు దోహదపడే బలవర్తకమైన ఆహారం వడ్డించాలన్నారు.ప్రభుత్వం నుండి సరఫరా చేసే బాలామృతంతో పాటు మంచి పౌష్టికాహారం అందజేయడంతో పాటు విద్యార్థుల బరువుఎత్తు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రభుత్వం చిన్నారుల ఎదుగుదలకు మంచి పౌష్టిక ఆహారం అందిస్తుందని, వాటితో పిల్లల ఆరోగ్యాలు మెరుగుపరుస్తాయని అన్నారు.పిల్లలను ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రతిరోజూ అంగన్ వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు.మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. చిన్నారుల ఆరోగ్యం,విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అంగన్వాడి కేంద్రాల బలోపేతాని కృషి చేస్తానని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాధిక,అంగన్వాడి టీచర్స్ తొట్టి అరుణ,అంగడి శిరీష,గ్రామస్తులు కుమార్,పాక శరత్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి మూడో సెంటర్లో ఆరోగ్యలక్ష్మి మండల కమిటీ ఎన్నిక



నెల్లికుదురు ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్(సూర్య) అంగన్వాడి సెంటర్లలో ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణీలు బాలింతలు చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడి మూడవ సెంటర్లో ఆరోగ్య లక్ష్మి మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ పులి వెంకన్న ఉపసర్పంచ్ మంచాల వెంకన్న, సిడిపిఓ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు అందించే ఆహారం పౌష్టికారంగా ఉండాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని పాలు గుడ్లు ఆకుకూరలు, బాలామృతం వంటివి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరిత,పంచాయతీ కార్యదర్శి వేదా రాజేష్ అంగన్వాడి టీచర్ మద్ది విజయ, నాయకులు రత్నపురం యాకయ్య, కుమ్మరి కుంట్ల మౌనేందర్, వరిపెల్లి వెంకటేష్, శ్రీను, గర్భిణీలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బైక్ పై నుంచి కిందపడిన గర్భిణి మహిళ

- ప్రమాదాలు జరిగినచోట అంబేద్కర్ ప్రత్యక్షం
- ప్రమాదంలో ఉన్నవారిని కాపాడటంలో అంబేద్కర్ మొదటి వారు..
- పలువురు అతనిని ప్రశంసిస్తున్నారు
- బిజెపి పార్టీ నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్




నర్సంపేట ఫిబ్రవరి 21, సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట నుండి కమ్మపల్లి వెళ్తున్న క్రమంలో నాగుర్ల పల్లె గ్రామం సమీపంలో బండి పై వెళ్తున్న కమ్మపల్లి గ్రామానికి చెందిన దంపతులు మోతె ప్రశాంత్-లావణ్య, భార్య లావణ్య అదుపుతప్పి కింద పడిపోవడంతో అటుగా వెళ్తున్న భారతీయ జనతా పార్టీ నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగులు అంబేద్కర్ గమనించి 108 వాహనానికి సమాచారం అందించి 108 వాహనం వచ్చేవరకు దగ్గరుండి వారిని దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. కిందపడిన మహిళ నాలుగు నెలల గర్భిణి కావడం విషాదం తన తలకి గాయమై తీవ్ర రక్తసావరం జరుగుతుంటే వెంటనే అప్రమత్తమైన తనుగుల అంబేద్కర్ వారిని హుటాహుటిన హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఇలా ఎక్కడ ఏమైనా ప్రమాదాలు జరిగిన చోట ప్రత్యక్షమై అంబేద్కర్ వారి ప్రాణాలను కాపాడడం జరుగుతుంది ఇలా చేయడంతో పలువురు అతనిని ప్రశంసిస్తున్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నల్లబెల్లి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య, రేలకుంట గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



హాజరై రిబ్బన కట్టింగ్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీ చేరికలు



## - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తీన్మార్ మల్లన్న

దంతాలపల్లి,ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం నుండి కొండా వెంకన్న,ఉడుగుల ఐలయ్య,పులిగుజ్జు రామ్మూర్తి,రాజు పలువురు నాయకులు,కార్యకర్తలు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో శనివారం చేరారు.ఈ సందర్భంగా మల్లన్న స్వయంగా పార్టీ కండువా కప్పి కొత్త సభ్యులను పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ఇంత కాలం ఇతర పార్టీలలో సేవలందించినప్పటికీ, బీసీల హక్కుల కోసం నిబద్ధతతో పోరాడుతున్న బీసీ పార్టీ అయిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై చేరుతున్నామని తెలిపారు.మహబూబాబాద్ జిల్లాలో గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై పోరాటం వేగవంతం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.టిఆర్పి పార్టీ బలోపేతానికి మహబూబాబాద్ జిల్లా నుండి బలమైన అడుగు పడిందని నాయకులు తెలిపారు.



# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన
- గ్రామ సర్పంచ్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా ఆరోగ్య శిబిరం
- కార్యక్రమాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్





దంతాలపల్లి,ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని రామానుజపురం గ్రామ సర్పంచ్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి అధ్యక్షతన నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన,మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు కార్యక్రమాలను శనివారం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ హాజరై వాటర్ ప్లాంట్,అంగన్వాడీ నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసి ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, ఇందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు ఇందిరమ్మ ఇల్లు రైతు రుణమాఫీ 500 కి గ్యాస్ అందిస్తున్నామని, డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నానని అన్నారు. రామానుజపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు నూతన భవనాల నిర్మాణ పనులను చేపట్టడం, గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో హైదరాబాద్ కు చెందిన సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ వారిని సంప్రదించి ప్రముఖ వైద్యులను తీసుకువచ్చి సుమారు 300 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తొర్రూర్ ఏఎంసి వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు బట్టు నాయక్,గ్రామ ఉపసర్పంచ్ మల్లం మౌనిక - శ్రీను, సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహ్మద్ ఖాజాబీ,పెద్దముప్పారం పల్లె దవాఖాన డాక్టర్ వాణి,డాక్టర్లు శ్రీనివాస్,శ్రీనాథ్,పవన్,శేఖర్ అమర్,అంజిరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత,నాయకులు వెంకట్ రెడ్డి,మల్లం బిక్ష, శ్రీను, వార్డు సభ్యులు,గ్రామస్తులు,యువత పాల్గొన్నారు.

# ఘనంగా క్రాఫ్ట్ డే,అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

- పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి
- ప్రధానోపాధ్యాయుడు కొమ్మవరపు కృష్ణయ్య



దంతాలపల్లి,ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దాట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన శనివారం క్రాఫ్ట్ డే, అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య పదవ తరగతి విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి ఇంకా 21 రోజులు మాత్రమే ఉన్నందున ఇప్పటి నుండి సమయం దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక బద్ధంగా,క్రమ శిక్షణతో చదవాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా మంచి ఫలితాలు సాధించ వచ్చని, క్రాఫ్ట్ డే ని ఉద్దేశించి మాట్లాడుతూ క్రాఫ్ట్ టీచర్ మాధవి పిల్లలచే అద్భుతమైన కళాఖండాలను తయారు చేయించడం, పిల్లలతో మమేకం కావడం, వారి ప్రతిభకు నిదర్శనం అని, నో కాస్ట్ లో కాస్ట్ తో క్రాఫ్ట్ అద్భుతంగా చేయడం వారికే చెల్లుతుంది అని కొనియాడారు. అనంతరం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం గురించి మాట్లాడుతూ మన అమ్మ భాష అయిన తెలుగు భాషను కాపాడాల్సిన అవసరం ఉందని, పరభాషను గౌరవిస్తూ మన భాష, సంస్కృతిని,గొప్పతనాన్ని ఎల్లవేళలా ప్రపంచ దశదిశలా చాటాలని, మాతృ భాష నైపుణ్యం ఉంటే ఏ విషయంలో అయిన పరిజ్ఞానం పొంది మంచి స్థాయిలో ఎదగొచ్చని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతి కార్యక్రమంలో తమ ప్రతిభను చాటారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్,స్వప్న,రమేష్,ప్రేమ్ కుమార్, రామయ్య,సాయి కుమార్, రోషిణి,యాకస్వామి, మాధవి,రిషిత, విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేస్తా

- చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్





నర్సంపేట ఫిబ్రవరి 21,సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట మున్సిపాలిటీలోని ఫిల్టర్ బెడ్ మరియు నల్లాల బావిని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ , వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నర్సంపేట ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేయడమే తన లక్ష్యమని అందులో భాగంగానే నేడు ఫిల్టర్ బెడ్ మరియు నల్లాల బావులను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది మోటార్లను రిపేర్లు చేయించి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు, ఈ వేసవిలో ఎటువంటి సమస్య లేకుండా నిత్యం నర్సంపేట ప్రజలకు నీటిని అందించడమే లక్ష్యంగా తమకు సిబ్బంది సహకరించి తాగునీటి సమస్య రాకుండా పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్ , 30వ వార్డు కౌన్సిలర్ మాదాసి రవి , 4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి , నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్ర రాహుల్, భూక్య నగేష్, ఓదెల ఆనంద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డి కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్



నర్సింహులపేట ఫిబ్రవరి 21 సూర్య మేజర్ న్యూస్. శ్రీనివాస్ రెడ్డి కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్. శనివారం మండలం పడమటి గూడెం గ్రామంలోని గ్రామ రైతు చిమ్ముల శ్రీనివాస్ రెడ్డి కూతురు వివాహ వేడుక దంతాలపల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్. గ్రామ సర్పంచ్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య యాదవ్ ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి వారి వెంట దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు నాయక్ రమేష్ వివిధ గ్రామాల సర్పంచులు మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు నవీన్ రెడ్డి కొమ్మినేని సతీష్ హరికృష్ణ చిర్ర సతీష్ గౌడ్, పడమటి గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు వార్డు సభ్యులు వెంకటమ్మ సుజాత ప్రతాప్ రెడ్డి పాపిరెడ్డి ఉపేందర్ యాకయ్య యాకన్న వెంకటమ్మ స్వామి నాయక్ కనకాచారి ఉపేందర్ వెంకన్న రాములు సందీప్ రెడ్డి సంతోష్ రెడ్డి మై పాషా ఆసియా బేగం లతా మురళి మధు లింగారెడ్డి సత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి విజయపాల్ రెడ్డి చిత్ర రెడ్డి కేశవరెడ్డి వీరారెడ్డి సోమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వీరేందర్ రెడ్డి మల్లయ్య ప్రభాకర్ సురేష్ సంతోష్ ఉప్పలయ్య నాగరాజు మహేందర్ రెడ్డి నాగన్న రామకోటి తేజ నాయక్ నాయక్ నవీన్ సురేష్ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# అనేపురం గ్రామంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంప్

## - పరిసరాలను శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు




మరిపెడ,ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాల మరిపెడ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్యాంపులో భాగంగా శనివారం మరిపెడ మండలం అనేపురం గ్రామంలోని నాగేంద్ర స్వామి ఆలయం ఆవరణలో విద్యార్థులు శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఉమారాణి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రచేతన్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా వాలంటీర్లు ఆలయ ఆవరణలో పేరుకుపోయిన వ్యర్థాలు,పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం తొలగించి శుభ్రం చేశారు.ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగస్వాములైన విద్యార్థులను సర్పంచ్ మలికంటి వసుమతి యాకన్న,కార్యదర్శి గుగులోత్ రామోజీ అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవా దృక్పథం,నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రత్యేక శిబిరాలు దోహద పడతాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు సేవా భావం పెంపొం దించేందుకు, సమాజంపై అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్ఎస్ క్యాంపులు ఉపయోగ పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విజయశాంతి,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సరిత, అధ్యాపకులు స్వప్న కుమారి, దీపిక,యాకుబ్, సంతోష్,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమైన అంశం స్వయం పాలన..

## - స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం బండారు నరేందర్...
## - ఎంపీపీఎస్ బోడగుట్ట తండాలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కేసముద్రం,ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమైన అంశం స్వయం పాలన అని కల్వల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అన్నారు. మండలంలోని పీక్ల తండా శివారు ఎంపీపీ ఎస్ బోడగుట్ట తండాలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం బండారు నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...విద్యార్థు లలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని అన్నారు. కాగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు,చూపరులను అలరించాయి. స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను గనె పావన అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ డివి రమణ ఉపాధ్యాయుడు గనె యాదగిరి, బహుమతి దాత గనె పావన,ఉపా ధ్యాయులు గుగులోతు మైబు, గుగులోత్ శిరీష, గుగులోతు నీల,బానోతు పద్మ పాల్గొనగా స్వయం పరిపాలన దినోత్సవంలో ఎంఈఓ గా జి.మనీష్, హెచ్ఎం,జి.వసంత వ్యవహరించగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు


# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్

## - కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటాము
## - ఆత్మకూరు మాజీ సర్పంచ్ వంగాల స్వాతి -భగవాన్ రెడ్డి



ఆత్మకూరు ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): శనివారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు గ్రామ మాజీ సర్పంచ్ వంగాల స్వాతి- భగవాన్ రెడ్డి ఆత్మకూరు బిఆర్ఎస్ అధ్యక్షులు పాపని రవీందర్ ఆత్మకూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు నాగెల్లి రాజు బాబాయ్ నాగెల్లి పాణి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతిచెందినందున తెలుసుకున్న మాజీ సర్పంచ్ కార్యకర్తలతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి, తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రవీందర్ భగవాన్ రెడ్డి ఇద్దరు 2000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తో పాటుగా బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్, నాగెల్లి రాజు ,ఎర్ర తిరుపతిరెడ్డి ,మృతుని బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఆర్ట్స్ కాంపిటీషన్‌లో పాల్గొన్న గురుకుల విద్యార్థులు



జనగామ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఫౌండేషన్ బాంబే వారి సౌజన్యంలో వారి సూచనల మేరకు శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని గురుకుల విద్యాలయం (బాలుర) కేంద్రంగా ఇంటర్నేషనల్ ఆర్ట్స్ కాంపిటీషన్ కు ఎంపికైన గురుకుల విద్యాలయానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు కలరింగ్ కాంపిటీషన్, ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్ పై పోటీలను నిర్వహించడం జరిగిందని ఆర్ట్స్ టీచర్ వేణుమాధవ్ తెలిపారు. ఈ పోటీలలో ఎమ్.యశ్వంత్, జె. సృజన్, ఏ.రాకేష్ ఏ.ఈశ్వర్, మోక్షజ్ఞ, రాజ్ కుమార్ అనే విద్యార్థులు పాల్గొన్నారని, ఈ పోటీలకు సంబంధించిన జవాబు పత్రాలను రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఫౌండేషన్ వారికి పంపిస్తామని ఈ పోటీలలో వారు ఎంపిక చేసిన విద్యార్థులను గ్లోబల్ లెవెల్ కాంపిటీషన్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కోఆర్డినేటర్ (డిసిఓ) పి. శ్రీనివాసరావు వైస్ ప్రిన్సిపాల్ రవీందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన మహీధర్

## - మహీధర్‌ను అభినందించి జ్ఞాపికను అందజేసిన ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి





దేవరుప్పుల ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడకు చెందిన ఉప్పుల ఉపేంద్ర నరేష్ దంపతుల కుమారుడు ఉప్పుల మహీధర్ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి సీఎం కప్ జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ లో రాణించి రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో మహీధర్ పాల్గొంటారని బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో పిఈటి యాదగిరి శిక్షణతో నైపుణ్యం పొంది రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికవ్వడం పట్ల వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయ బృందం సిబ్బంది గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపి జ్ఞాపికను అందజేసి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. మున్ముందు విద్యార్థులు క్రీడలలో రాణించి గ్రామం నుండి పై స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.

# లింగాలఘణపూర్ మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## - జిల్లా ఆసుపత్రిలో మహా అన్నదానం





లింగాలఘణపురం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపూర్ మండల మాజీ జెడ్పీటీసీ, ప్రముఖ రాజకీయ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం జనగామ జిల్లా కేంద్రంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుషిగంపుల ఆంజనేయులు చొరవతో, జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మరియు వారి సహాయకులకు మహా అన్నదాన కార్యక్రమం మరియు అరటిపండ్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్, ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే గుడి వంశీధర్ రెడ్డి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. సేవా దృక్పథంతో వంశీధర్ రెడ్డి పుట్టినరోజున అన్నదాన కార్యక్రమం చేపట్టిన బుషిగంపుల ఆంజనేయులును వారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. పేదలకు సేవ చేయడంలో అమ్మ ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. అనంతరం బుషిగంపుల ఆంజనేయులు మాట్లాడుతూ.. వంశీధర్ రెడ్డి రాజకీయ ప్రస్థానం విజయవంతంగా కొనసాగాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి పేద ప్రజలకు అండగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, పది మంది ఆకలి తీర్చడం ద్వారా పుట్టినరోజులు జరుపుకోవడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని, ప్రతి ఒక్కరూ తమ ఇంట్లోని శుభకార్యాల సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వంశీధర్ రెడ్డి అభిమానులు, అనుచరులు షాద ఆశిష్ కరుణ్, పులిగిళ్ళ శ్రీకాంత్, తిప్పరపు టిల్లు, క్రాంతి, శశి, లవకుమార్, అశోక్, సుకేష్, నవీన్, ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్, మద్దెల కార్తీక్, మహమ్మద్ అఫ్రోజ్, సిద్దిరాల వెంకట్, కొయ్యడ నాని మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జేఏసీ ఆధ్వర్యంలో పాలాభిషేకం



నల్లబెల్లి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య, నల్లబెల్లి బస్టాండ్ల ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రొఫెసర్ కోదండరామ్ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి , కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నల్లబెల్లి మండల జేఏసీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జేఏసీ మండల చైర్మన్, విద్యార్థి జెఎసి కన్వీనర్ వేముల రాజు మామిండ్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పిసిసి రాష్ట్ర అధ్యక్షులు హోదాలో గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆనాడు ఇచ్చినట్టే హామీలలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి , వారికి గుర్తింపు కార్డుల తో పాటు 250 చదరపు గజాల ఇంటి స్థలం తో పాటు, అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది ఇట్టి హామీకి అనుకూలంగానే నిన్నటి రోజున టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలంగాణ ఉద్యమకారుడు సిరిపురం యాదన్న అమరత్వాన్ని గుర్తు చేసుకుంటూ, ఈనెల ఆఖరి లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని వారన్నారు ఇట్టి విషయాన్ని స్వాగతిస్తూ పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ అధికార ప్రతినిధి ఆకుల సాంబ రావు బట్టు సాంబయ్య పెద్ద ఐలయ్య కొయ్యడ కుమారస్వామి ఎన్నమల నర్సన్న, ప్రభాకరు పల్లికొండ రవి ,తంగెళ్ల భాస్కర్ , వేణు, ఓదెల రవి తదితరులు పాల్గొన్నారు.

# నెల్లుట్ల గ్రామంలో ఘనంగా మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు





లింగాలఘణపురం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీ గుడి వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.అనంతరం సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ, వంశీధర్ రెడ్డి గత పదేళ్లుగా రాజకీయాలకు అతీతంగా పేద ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ 'కామన్ మ్యాన్' నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. ఆయన చేసిన పలు సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.గోదావరి జలాలు రాక ఇబ్బంది పడుతున్న రైతులకు అండగా నిలిచి, గౌరవ శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు తన సొంత ఖర్చు రూ.50,000/-లతో కాలువ మరమ్మతులు చేయించారు.యువత ఆరోగ్యం, ఐక్యత కోసం రూ.2,00,000/- ల సొంత నిధులతో గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు.ముస్లిం మైనార్టీల కోసం రూ.50,000/- లతో శివపేటిక, కురుమ కులస్తుల బీరప్ప గుడి నిర్మాణానికి రూ.50,000/-, మరియు గౌడ కులస్తుల కమ్యూనిటీ హాల్ మెట్ల నిర్మాణానికి మరో రూ.50,000/- ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను చాటుకున్నారని తెలిపారు.గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న యువ నాయకుడు వంశీధర్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఫోన్‌లు దూరంగా ఉంచాలి




కమలాపూర్ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య : తల్లితండ్రులు మొబైల్ ఫోన్ లను పిల్లలకు దూరంగా ఉంచాలని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ అన్నారు. శనివారం విశ్వ భారతి పాఠశాల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ - విద్యార్థులపై ప్రభావం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి బస్టాండ్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత 15 ఏండ్ల క్రితం పిల్లలకు ఆటలు పాటలు తప్ప మరొక ప్రపంచమే ఉండేది కాదని అలాంటిది ఇప్పుడు తల్లితండ్రులు ఫోన్ ఇవ్వకుంటే కర్రలతో తలపై బాదడం,బిల్డింగ్ మీద నుంచి దూకడం వంటి సంఘటనలు పత్రికలలో చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నం తినడం కోసం,పాలు తాగడం కోసం,స్నానం చేయడం కోసం ప్రేమతో బుజ్జగిస్తూ ఫోన్ లో వీడియోలో చూపెట్టడమే మొదట తల్లితండ్రులు చేస్తున్న తప్పిదాలు అని తెలిపారు. 15 ఏండ్ల క్రితం పిల్లలు స్కూల్ లో చదువు తో పాటు క్రీడల్లో ఉత్సాహంగా ఉండేవారని,ఇంటికి వస్తె నలుగురు పిల్లలు కలిసి క్రికెట్,తొక్కుడు బిల్ల,గోళీలాట, చిర్రగొనే,రేస్ లు వంటి ఆటలు ఆడుతూ ఆరోగ్యంగా ఉండేవారిని,కానీ ఇప్పుడు పిల్లలు స్కూల్ నుంచి ఇంటికి వస్తె ఫోన్ తప్ప మరొక ప్రపంచమే లేనట్టుగా ఉంటున్నారని కరోనా వ్యాధి పిల్లలపై చాలా ప్రభావం చూపించిందని అన్నారు. కొంత మంది పిల్లలు విద్యకే దూరమైన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పైన చెప్పిన ఆటలు ఇవి ఇప్పుడున్న పిల్లలకి తెలియవని ఫోన్ లకు దూరంగా పిల్లలు ఉండాలంటే తల్లితండ్రులు వారి చిన్నతనంలో ఆడిన ఆటలను వారి పిల్లలతో కాసేపు సమయాన్ని గడిపి ఆటలు ఆడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్,ఉద్యమకారుడు మౌటం సంపత్,పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్, శ్రీనివాస్,రాజు కుమార్, రూప,మమత,శిరీష,రమేష్, మల్లిక తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



## - ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల, 21 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోని అభివృద్ధి చెందాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. శనివారం మండల కేంద్రం మేజరు గ్రామ పంచాయతీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సర్పంచ్ భానోత్ పార్వతి హతీరామ్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మంజూరి చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలతో పాటు కల్యాణ లక్ష్మి, షాధి ముబారక్ నిధులను ఆయన స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ భానోత్ రాంబాబు నాయక్, సొసైటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్లమూడి దుర్గా ప్రసాద్, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణా గౌడ్, నాయకులు గుండా వెంకటరెడ్డి, పాల్తీయ కిషన్ నాయక్, భూక్యా నాగేశ్వరరావు నాయక్, కోల కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో రైతుబడి అగ్రిషో



## - షోలో పాల్గొన్న గుండ్రపల్లి (లక్ష్మీపురం) గ్రామ రైతులు

కొత్తగూడ ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్ (సూర్య) : హైదరాబాద్ లోని ఎన్టీ ఆర్ స్టేడియం లో రైతు బడి అగ్రిషో -2026 పేరుతో ఈ నెల ఫిబ్రవరి 20,21,22 వ తేదీ ల లో నిర్వహించబడుతున్న ఈ వ్యవసాయ ప్రదర్శనకు గుండ్రపల్లి (లక్ష్మీపురం ) గ్రామానికి చెందిన పులుసం వెంకటేశ్వర్లు, వనప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య రైతు మిత్రులు స్వచ్ఛందంగా హాజరై అక్కడ ప్రదర్శించిన అంశాల గురించి వివరణాత్మకంగా లోతుగా తెలుసుకోవడం జరిగింది. ఈ ప్రదర్శనలో ముఖ్యంగా ఆధునిక వ్యవసాయ పరికరాలు, యంత్రాలు, నూతన విత్తనాలు, ఎరువులు, పంట రకాల పరిచయం, సాగు పద్ధతులు, డ్రోన్స్ స్ప్రేయర్స్ పరికరాల వినియోగం, సేంద్రియ వ్యవసాయం గురించి,స్మార్ట్ సాగు టెక్నాలజీ గురించి ఇంకా నానో ఎరువులు, కంపోస్ట్ ఎరువుల గురించి, ఉద్యానవన మొక్కల పెంపకం మొదలగు విషయాల గురించి అలాగే వివిధ కంపనీల వ్యవసాయ పరకరాల గురించి చాలా సమగ్రంగా తెలుసుకోవడం జరిగింది. ఈ ప్రదర్శన ద్వారా రైతులకు తాజా సాంకేతికతలు, సాగు పద్ధతులు, మార్కెట్ పరిణామాల గురించి వివరించడం మరియు అవి పంటల ఉత్పద కతను పెంచడానికి ఎలా ఉపయోగ పడుతాయో ప్రత్యక్ష అనుభవం ద్వారా రైతులందరికి సులువుగా అవగాహనా అవుతుందని ఇది చాలా మంచి కార్యక్రమం అని హైదరాబాద్ లోని అగ్రీ షో -2026 రైతు బడి వ్యవసాయ ప్రదర్శనకు హాజరైనా రైతు మిత్రులు పులుసం వెంకటేశ్వర్లు, వనప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య లు తెలియజేశారు.






# మాతృభాషపై పట్టు అవసరం

## - సర్పంచ్ మాచర్ల కుమారస్వామి



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 21(మేజర్ న్యూస్ సూర్య): అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమదేవరపల్లి ప్రజా గ్రంథాలయంలో జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు విరాళంగా అందించిన పుస్తకాలను గ్రంథాలయానికి సమర్పించారు. విరాళం అందించిన శాంతా బయోటిక్స్ నిర్వహణాధికారి వరప్రసాద్ రెడ్డి సహా ఇతర దాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ, మాతృభాషపై పట్టు ఉంటేనే ఇతర భాషల్లో ప్రావీణ్యం సాధించగలమన్నారు. ప్రతి ఒక్కరూ తమ మాతృభాష అయిన తెలుగులో నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భాస్కర్ రెడ్డి, సిఆర్పి శ్రీకాంత్, వార్డు సభ్యులు ప్రేమలత, లలిత, సంధ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# జల దోపిడీని అడ్డుకుంటాను

- పంటలకు సాగు అందిస్తాను
- మున్నేరు ప్రాజెక్టు నిర్మించి తీరుతాను
- అసెంబ్లీ సమావేశంలో మీకు అనుమతి ఇప్పిస్తాను
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం హామీ



గార్ల, 21 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) : గార్ల మండల పరిధి ముల్కనూరు సమీపంలోని మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం కట్టి, గార్ల తో పాటు మరో ఐదు మండలాల్లోని వేల ఎకరాల పొలాలకు నీరు సమృద్ధిగా అందుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మున్నేరు జల సాధన కమిటీ తో పాటు రైతులకు హామీ ఇచ్చారు. శనివారం స్థానిక మేజరు గ్రామ పంచాయతీలో జరుగుతున్న కార్యక్రమానికి ఆయన హాజరైన సందర్భంగా "జల సాధన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కు జల సమస్య పరిష్కారం కోసం వినతి పత్రాన్ని అందజేశారు. రానున్న అసెంబ్లీ సమావేశంలో మున్నేరు ప్రాజెక్టు, రెండు పంటలకు సాగు నీరుతో పాటు తాగు నీరు మంజూరి కోసం మాట్లాడుతాన న్నారు. సమావేశం జరుగుతున్న సమయంలో రైతులతో పాటు కమిటీ సభ్యులకు అనుమతి ఇప్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా మంత్రుల దృష్టి కి సమస్య తీసుకు వెళ్తానన్నారు. సీ ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమగ్ర ప్రజా సంక్షేమమే లక్షయంగా పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యే ని కలిసిన జల సాధన కమిటీ సభ్యులు గంగావత్ లక్ష్మణ్ , కట్టెబోయిన శ్రీనివాస్, జడ సత్యనారాయణ, గుగులోత్ సక్రు, కందునూరి శ్రీనివాస్, ఈశ్వర్ లింగం, మొగిలి వెంకన్న, జంపాల విశ్వ, శీలంశెట్టి రమేష్ తదితరులు ఉన్నారు.

# సౌన్ మారియా పాఠశాలలో ఘనంగా హేలియస్ డే ఉత్సవాలు

## – ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 21మేజర్ న్యూస్): జనగామ జిల్లా కేంద్రంలోని సౌన్ మారియా పాఠశాలలో హేలియస్ డే ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ తుమ్మ జగన్మోహన్ రెడ్డి, నీరజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కడకంచి బలమని శ్రీనివాస్, వైస్ చైర్మన్ భూష పర్వతాలు హాజరై విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. చిన్నారులను అభినందిస్తూ వారు ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. అబ్బురపరిచిన సాంస్కృతిక ప్రదర్శనలు హేలియస్ డే సందర్భంగా విద్యార్థులు భరతనాట్యంతో స్వాగతం పలికారు. అనంతరం





నిర్వహించిన వివిధ ఆటపాటలు, నృత్య కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెడ్యాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన



మహబూబాబాద్, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. రెడ్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్రనాయకులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిగ్ టీవీ చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి సోదరుల తండ్రి దివంగత వెన్నం రాఘవేందర్ రెడ్డి ఇటీవల మరణించిన నేపథ్యంలో, కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి ఈ పర్యటన చేపడుతున్నారు. ముఖ్యమంత్రి మధ్యాహ్నం 1.30 గంటలకు బేగంపేట నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి, మధ్యాహ్నం 2.15 గంటలకు రెడ్యాల గ్రామానికి చేరుకుంటారు. అక్కడ దివంగత రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి, వెన్నం సోదరులు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు రెడ్యాల నుంచి బయలుదేరుతారు. తదుపరి మధ్యాహ్నం 3.30 గంటలకు దేవాదుల ప్రాజెక్టుకు చేరుకుని, సాయంత్రం 5 గంటల వరకు ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి, సాయంత్రం 5.50 గంటలకు తిరిగి బేగంపేటకు చేరుకుంటారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో రెడ్యాల గ్రామంలో మరియు దేవాదుల ప్రాజెక్టు వద్ద భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# కౌన్సిలర్ రామగాళ్ల విజయ్ కుమార్ కు సన్మానం



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 21మేజర్ న్యూస్): జనగామ మున్సిపాలిటీ లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 2వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రామగాళ్ల విజయ్ కుమార్ గెలుపొందినారు. శనివారం వార్డు ప్రజలు, నాయకులు కలిసి అంబేద్కర్ నగర్ లోని కౌన్సిలర్ విజయ్ కుమార్ స్వగృహం లో పూల దండ, శాలువా తో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ వార్డు ప్రజల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం, వారికి నాయకునిగా కాకుండా సేవకునిగా, సమస్యల పరిష్కారం కోసం ముందుండి పని చేస్తానని వార్డు ప్రజలకు నాయకులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కొంగరి నర్సయ్య, అంబేద్కరిస్ట్ జెరిపోతుల ఉపేందర్ సిపిఎం నాయకులు ఆదెపు రామ్ మల్లయ్య, గుండె మల్లేష్, సందేనా అర్జున్, దండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ ఆరె కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



నల్లబెల్లి ఫిబ్రవరి 21 సూర్య మేజర్ న్యూస్ కుల పెద్దమనిషి మరియు కుల పెద్దలు అందరు కలిసి నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఇంగోలి రాజేష్, ఉపాధ్యక్షులుగా మోర్తాల రఘుపతి, ప్రధాన కార్యదర్శిగా గాజులపాటి కిషన్ రావు, సహాయ కార్యదర్శిగా మోరె సతీష్, తిమ్మాపురం శివ, కోశాధికారిగా దుర్గనాల రాజు, సభ్యులుగా కొల్లూరి రాజు, వడిజె తరుణ్, దుకిరే నవీన్, నాగులగాని శ్రీనివాస్, చెట్టుపెల్లి రాజేందర్, పర్నె యువరాజ్, వరికెల శ్రీకాంత్ , వాడు కారి హరీష్ ఎన్నుకున్నారు

# నూతన కౌన్సిలర్ కు సన్మానం చేసిన బాణాపురం పద్మశాలి సంఘం సభ్యులు



జనగామ టౌన్ సూర్య ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్: జనగామ పట్టణంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన 5 వార్డు కౌన్సిలర్ మిద్దెపాక భాస్కర్ ని మరియు 19వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి దోర్నాల అనిత వెంకటేశ్వర్లు ని మరియు 11వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఎనగందుల అనుష కృష్ణ ని ,మరియు 12వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి వంగ ఉమా యుగేందర్ ని మరియు బీసీ సెల్ జనగామ టౌన్ అధ్యక్షుడు పిట్టల సతీష్ ని బాణాపురం పద్మశాలి సంఘం కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించి అభినందించడం జరిగింది. అనంతరం పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ చేనేత కార్మికులు మరియు పద్మశాలి కుల సంఘాన్ని రానున్న రోజుల్లో బలోపేతానికి తమ వంతుగా కృషి చేయాలని విన్నవించడం జరిగింది. చేనేత కార్మికులకు సంబంధించిన పథకాలు అమలు అయ్యే విధంగా చూడాలి అని కౌన్సిలర్ల కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాణాపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు బిర్రు సిద్ధులు , గౌరవ అధ్యక్షులు దోర్నాల సుదర్శన్, కరుణాకర్, గుర్రం వాసుదేవ్, గాడిపెల్లి సక్కుబాయి, దోర్నాల కుమార్, గర్దాస్ మురళి, ఎనగందుల వెంకటేష్, మధు, సాయి, వసంత, అందే సరిత, మరియు కార్యక్రమానికి హాజరైన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# ఎన్జీవో ఆధ్వర్యంలో ఎల్లంల గ్రామ మహిళలకు కుట్టు మిషన్లు శిక్షణ



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్): జనగామ మండలం ఎల్లంల గ్రామంలో ఎన్జీవో ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దేవునూరి సతీష్ పాల్గొన్నారు. ఎన్జీవో ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ పొందుతున్న గ్రామ మహిళలు సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు

## – తెలుగు పద్యాల పోటీల్లో మెరిసిన విద్యార్థులు.



కొత్తగూడ ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్ (సూర్య) : మాతృభాష మనిషికి ప్రాణం వంటిదని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని దొరవారివేంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) ప్రధానోపాధ్యాయులు సువర్ణపాక కృష్ణ అన్నారు. శనివారం రోజున అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మాతృభాషలో విద్యాభ్యాసం చేయడం వల్ల సృజనాత్మకత పెరుగుతుందని, తెలుగు భాషా గొప్పతనాన్ని చాటిచెప్పారు. మన సంస్కృతికి, మూలాలకు ప్రాణం పోసేది మన మాతృభాష మాత్రమే. ఇలాంటి పోటీలు పిల్లల్లో భాషాపటిమను పెంచుతాయి. విద్యార్థులలో తెలుగు భాషపై మక్కువ పెంచేందుకు తెలుగు పద్యాలపోటీలు నిర్వహించారు. విద్యార్థులు శతక పద్యాలను అనర్గళంగా ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, భారతి, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.